# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

సోమవారం 29 జనవరి 2024 | 10పేజీలు


## మాజీ ఎమ్మెల్సీ సొంత నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

సూర్య బోయినపల్లి



(వివరాలు 2లో)




# పంచాయితీలకు ప్రత్యేక అధికారులు

- నేడే ఉత్తర్వులు
- సర్పంచ్‌ల మొర ఆలకించని ప్రభుత్వం
- పార్లమెంటు ఎన్నికల తరువాతే సర్పంచ్‌ల ఎన్నికలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే నెల ఫిబ్రవరి 1తో సర్పంచ్‌ల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో పంచాయతీల్లో ప్రత్యేక అధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పదవీ కాలం పొడిగించాలని సర్పంచులు పెట్టుకున్న మొరను ప్రభుత్వం ఆలకించలేదు. పార్లమెంటు ఎన్నికల తర్వాతే సర్పంచ్ ల ఎన్నికలు జరిపే అవకాశం ఉంది. 2013లో ఏడాది పాటు ప్రత్యేక అధికారుల పాలన విధించారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల కోసం జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు సర్పంచ్ ల ఎన్నికల నిర్వహణ ఇప్పట్లో సాధ్యం కాదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఇటీవల తెలిపిన విషయం తెలిసిందే. దీంతో అధికారుల పాలనలోకి పంచాయతీలు వెళ్లనున్నాయి. ప్రతీ అధికారి హోదా, ఏ గ్రామానికి ప్రత్యేకాధికారిగా ఉంటారు మొబైల్ నంబర్, నిర్వహించే శాఖ తదితర సమాచారాన్ని ఇప్పటికే ఉన్నతాధికారులు సేకరించారు. ఆ దిశగా అధికారుల జాబితా సిద్ధం చేసి పంచాయతీరాజ్ శాఖకు పంపాలని కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నేడు గ్రామ పంచాయతీల వారీగా (మిగతా 2లో)

## సిరిసిల్ల మున్సిపల్‌లో
# అవిశ్వాస కలకలం



### - క్యాంపుకు తరలిన 12 మంది కౌన్సిలర్లు?

సూర్య రాజన్న సిరిసిల్ల

సిరిసిల్ల మున్సిపల్ లో అవిశ్వాస కలకలం చెలరేగింది. 12 మంది కౌన్సిలర్లు క్యాంపుకు తరలినట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి భర్త, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి వ్యవహార శైలి పై గత కొంతకాలంగా అసంతృప్తితో ఉన్న కౌన్సిలర్లు అవిశ్వాసం దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గస్థాయి సమావేశం నేపథ్యంలో పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సమావేశానికి హాజరవుతున్న సమయంలో కౌన్సిలర్ల క్యాంపు రాజకీయం చర్చనీయాంశమైంది. నియోజకవర్గస్థాయి సమావేశానికి సైతం 20 మంది కౌన్సిలర్లు మాత్రమే హాజరు కావడంతో పుకార్లకు మరింత బలం చేకూరింది. క్యాంపుకు తరలిన 12 మంది కౌన్సిలర్లతోపాటు మరికొంతమంది కూడా జత చేరుతున్నట్లు సమాచారం.

- నాయకులు మూలాలు మర్చిపోతే మూలకు పడతాం
- ప్రజాస్వామిక నిర్ణయాలు కానందుకే జిల్లాల కిరికిరి
- అస్తవ్యస్త విధానాల వల్లనే ఉద్యోగులకు ప్రజలకు ఇబ్బందులు
- కాంగ్రెస్ ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్య పాలన

# ఓట్లతో రాజకీయాలు తారుమారు కావాలి
# కానీ పైసలతో కాదు

### - ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

సూర్య, హుజురాబాద్

రాష్ట్రంలో ఎన్ని పథకాలు ఉన్న ప్రజాస్వామ్యం లేనందుకే అధికార మార్పిడి జరిగిందని, ఓట్లతో అధికారం తారుమారు కావాలి కానీ పైసలతో కాదని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో పివి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో " ప్రజాస్వామిక పాలన" "ఉద్యమకారుల పాత్ర" (మిగతా 2లో)



# ఆర్టీసీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- జనవరి 31న ఆర్టీసీ కార్మికులకు శుభవార్త తెలియజేస్తాం
- మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో ఆర్టీసీకి పూర్వ వైభవం
- కారుణ్య నియామక పత్రాలు ప్రధానం
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలోని 43 వేల మంది ఉద్యోగులు నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ లక్షలాది మంది ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఆదివారం ఆర్టీసీ కరీంనగర్ డిపో-2లో నిర్వహించిన కరీంనగర్,ఖమ్మం రీజియన్‌కు చెందిన ఉద్యోగుల కారుణ్య నియామక పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని 45 మందికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో డిసెంబర్ 9 నుండి మహిళలందరికీ బస్సులలో ఉచితంగా ప్రయాణంతో బస్సులన్నీ కిక్కిరిసి ప్రయాణంతో ఆర్టీసీ పూర్వ వైభవం వచ్చిందని (మిగతా 2లో)

# పంచాయతీలకు.. ప్రత్యేకాధికారులు..!

**(మొదటి పేజి తరువాయి)**

అధికారుల ఉత్తర్వులను జారీ చేయనుంది. గత కొన్ని రోజుల ఆశావహుల ఉత్కంఠకు తెరపడింది.

రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలు.. తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాలో 266, కాల్వ శ్రీరాంపూర్ మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలతో కలిపి 24 ఉన్నవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నూతన గ్రామపంచాయతీ చట్టం తీసుకొచ్చి పది సంవత్సరాలు ఒకే రిజర్వేషన్ కొనసాగేలా ఎన్నికల నిర్వహణ జరిపింది.

**రికార్డులు స్వాధీనం చేసుకోవాలి..**

ప్రత్యేక అధికారి, గ్రామ కార్యదర్శి చేపట్టాల్సిన విధులు, బాధ్యతలపై డిపిఓలకు ఆదేశాలు, సూచనలు చేశారు. గ్రామపంచాయతీ రికార్డులను ఫిబ్రవరి 1 కల్లా స్వాధీనపరచుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. గత ఐదేళ్ల నుండి గ్రామపంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి అన్ని రికార్డులను సర్పంచ్ ల నుంచి పంచాయతీ కార్యదర్శులు స్వాధీనం చేసుకోవాలని ఉన్నతాధికారులు డిపిఓ లకు కలెక్టర్లు ఆదేశించినట్లు తెలిసింది. ఈ కార్యచరణ ఫిబ్రవరి ఒకటవ తేదీ కల్లా పూర్తి చేయాలని కార్యదర్శులకు డిపిఓలు ఆదేశాలు జారీ చేశారు.

**వీరే ప్రత్యేకాధికారులు..**

గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేంతవరకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. అందులో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవో లు, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ సహాయ ఇంజనీర్లు. ఐసీడీఎస్ సూపర్వైజర్లు, మండల విద్యాధికారులు, వైద్యాధికారులు, వ్యవసాయాధి కారులు, పశువైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సూపర్వై జర్లు, ఉద్యాన అధికారులు, ఉప తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మండల పరిషత్ సూపరింటెండెంట్లు, సీని యర్ అసిస్టెంట్లు, ఏ ఈ ఓ లు, ప్రధానోపాధ్యాయులు, స్కూలు అసిస్టెంట్లు ప్రత్యేక అధికారులుగా విధులు నిర్వహించనున్నారు. మేజర్ గ్రామపంచాయతీలకు జిల్లాస్థాయి అధికారులను నియమించనున్నారు.

**నేడే ఉత్తర్వులు.!**

రాష్ట్రంలోని 12 వేల పైచిలుకు గ్రామ పంచాయతీ ల ప్రత్యేక అధికారుల పాలన కోసం నేడు జనవరి 29న ప్రభుత్వంచే ఉత్తర్వులు వెలువడనున్నాయి. వచ్చేనెల ఒకటిన సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున అంతకంటే ముందే ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి రికార్డులను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఆయా పంచాయతీలపై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వం దిశ నిర్దేశం చేసింది. రాష్ట్రంలో 12 వేలకు పైగా అధికారులు అవసరం ఉన్నందున ప్రస్తుతం దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్న అధికారులను వెంటనే విధుల్లో చేరాలని కలెక్టర్లు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

## మాజీ ఎమ్మెల్సీ సొంత నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**సూర్య బోయినపల్లి**

ప్రభుత్వ పాటశాలలలో విద్యా మౌళిక వసతుల కల్పనకు ప్రభు త్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోరెం లో మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్ రావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సొంత నిధులతో ప్రైమరీ పాఠశాల నిర్మించగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు అలాగే సొంత నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు అనంతరం నూతనంగా నిర్మించిన కేడీసీసీ బ్యాంకును వారు ప్రారంభించారు.మంత్రి గా పదవీ చేపట్టిన తరువాత మొదటి సారి రావడంతో పలువురు ఆయన ను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారం గానికి పెద్దపీట వేస్తుందని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలకు ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో టేస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు,మాజీ ఏం ఎల్ సి సుధాకర్ రావు,సర్పంచ్ రాజ్య లక్ష్మి, డి సి ఏం ఎస్ చైర్మన్ శ్రీకాంత్,ఎంపిపి వేణుగోపాల్,మాజీ డి సి ఏం ఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి,జిల్లా సింగిల్ విండో ఫోరం అధ్యక్షులు తీపి రెడ్డి కిషన్ రెడ్డి లు ఉన్నారు

## ఓట్లతో రాజకీయాలు తారుమారు కావాలి.... కానీ పైసలతో కాదు

**(మొదటి పేజి తరువాయి)**

కిరికిరి లు ఏర్పడ్డాయని, అవి ఇప్పటికీ మండుతూనే ఉన్నాయని అన్నారు. జిల్లాల పునర్విభజన అనేది ప్రజల ఆకాంక్ష మేరకు, అస్తిత్వాల మనుగడ కోసం, ఆత్మ గౌరవం కోసం ఏర్పడాలి కానీ గత పాలకులు జిల్లాల ఏర్పాటు సమయంలో ఆకాంక్షలను ప్రజల వినతులను విజ్ఞప్తులను పట్టించుకోకపోలేదని, అందువల్లనే సమస్యలు ఏర్పడ్డాయని అన్నారు. పాత జిల్లాలను విడదీసే క్రమంలో వెనుకబడిన ప్రాంతాలు ఒకవైపు ఉంచినప్పుడే సరైన న్యాయం జరిగేదని అన్నారు. 317 ఉద్దేశం అందువల్లనే పరిపూర్ణం కాలేదని, దీని వల్ల ఉద్యోగులు, ప్రజలు నష్టపోయారని అన్నారు. సమస్యను పరిష్కరించకపోవడం వల్ల ఏర్పడ్డ గందరగోళం, ముఖ్యంగా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని జిల్లాలు ఏర్పడ్డాయని, వీటివల్ల కొన్ని జిల్లాల అస్తిత్వాలు కోల్పోయాయని, దానికి ఉదాహరణ కరీంనగర్, వరంగల్ జిల్లాలని అన్నారు. జిల్లాల అస్తిత్వాన్ని సంపూర్ణంగా దెబ్బతీసే విధంగా జిల్లాల ఏర్పాటు జరగడం వల్లనే నేటి ప్రభుత్వం జిల్లాలో ఏర్పాటుకు కమిషన్ ఏర్పాటు చేయనుందని అన్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....**

నియోజకవర్గాల పునర్విభజన సమయంలో ప్రజలు అప్రమత్తంగా లేకపోతే, సంబంధంలేని ప్రాంతాలు కలిసి తిరిగి ప్రజలు ఇబ్బందులు పడతారని, అందువల్లనే ప్రజలు జాగరుకంగా ఉండాలని అన్నారు. గత పాలకులు ప్రజాస్వామికంగా లేకపోవడం వల్లనే ఈ జిల్లాల కిరికిరి ఏర్పడిందని, ఆ సమస్యలు పరిష్కరిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ప్రజలకు ఓట్లు అనే ఆయుధం ఉండడం వల్లనే నిరంకుశ పాలకులు దిగిపోతారని, అందువల్లనే గత నిరంకుశ ప్రభుత్వానికి ముగింపు పలికారని అన్నారు.

**అపజయం నుండి గుణపాఠం నేర్చుకోవాలి....**

గత ప్రభుత్వంను ప్రజలు గద్దె దించిన అపజయం నుండి నేర్చుకోవలసిన గుణపాఠాలు నేర్చుకోకుండా ఇంకా అహంభావంతోనే ఉన్నారని అన్నారు. అధికారం లేకుంటే జీర్ణించుకోలేని పరిస్థితిలో నాటి పాలకులు ఉన్నారని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ఫలితాన్ని పునరావృతం చేస్తారని అన్నారు. కిరీటాలతో పుట్టలేదు..... కిరీటాలతో చనిపోమని.... ఆయన హితవు పలికారు. అధికారం ఉన్నప్పుడు ఆస్తులు సంపాదించి 1000 రకాల చీరలకు వెయ్యి రకాల చెప్పులు తెచ్చుకున్న ఏం జరిగిందని పరోక్షంగా ఆయన విమర్శించారు. అహంభావంతో ఉంటే ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన స్పష్టం చేశారు. నేను తప్ప ఎవరూ పాలన చేయరాదంటే ప్రజలు సహించరని ఆయన అన్నారు. ఓట్లతో నాయకుల భవిష్యత్తు నిర్ణయించేది ప్రజలని, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూలగొడతానంటే ప్రజలు సహించరని అన్నారు. మన ఓటుకు పుట్టిన వాడు గత పాలకుడని, ఆయన పైసలకు మనం పుట్టిన వాళ్ళం కాదని కోదండరాం స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్య పాలన...**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది 6 గ్యారంటీలు కాదని, ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్య పాలన అని కోదండరాం అన్నారు. అందుకే కంచెలు కూలగొడితే ప్రజలు సంతోషించారని అన్నారు. ఏ రాజకీయ నాయకుడైనా మూలాలు మరిచిపోతే మూలకు పడతామని, ఆ విషయం కేసీఆర్ తెలుసుకోవాలని అన్నారు. మన ఎదుగుదలకు స్పూర్తినిచ్చిన వారి ప్రయోజనాలు మరిచిపోతే గట్టి బుద్ధి చెబుతారని అన్నారు. అధికారాన్ని ప్రజల కోసం, ప్రజల అవసరం కోసం వాడాలి గాని వ్యక్తిగత స్వార్థం కోసం కాదని ఆయన అన్నారు. అధికారం ఉన్నప్పుడు సోయి ఉండాలని, అది తప్పితే మనను వారు తప్పిస్తారని అన్నారు. జిల్లా ఏర్పాటు కోసం యువ నాయకుడు ప్రణవ్ బాబు తోడ్పడాలని, అలుపెరుగని రీతిలో ప్రజలు, నాయకులు పోరాటం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు, జెఏసి నాయకులు ఆవునూరు సమ్మయ్య, పివి జిల్లా సాధన సమితి జేఏసీ అధ్యక్షులు భీమోజు సదానందం, టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు, పొడిశెట్టి వెంకట్రాజం, పలకల ఈశ్వర్ రెడ్డి, వర్ధినేని రవీందర్ రావు, రవీందర్ రెడ్డి, అంతం లింగారెడ్డి, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, మిడిదొడ్డి శ్రీనివాస్, పత్తి కృష్ణారెడ్డి, క్యాస రమేష్, గోపాల్ రావు, వివిధ మండలాలకు చెందిన జిల్లా సాధన సమితి నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**(మొదటి పేజి తరువాయి)**

ప్రయాణికుల సౌకర్యం కోసం సమర్థవంతంగా పనిచేస్తున్న కార్మికులం దరికీ అభినందించారు. మహాలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించ డానికి బస్సులు, ఉద్యోగుల సంఖ్య పెంచేందుకు, కొత్త కొత్త రూట్స్ ఏర్పాటుచేసి ప్రయాణికులను సురక్షితంగా చేరవేయడానికి వెయ్యి బస్సులను కొనుగోలు చేయడం, నూతనంగా 3వేల మంది ఉద్యోగుల నియమించేం దుకు చర్యలు చేపట్టి అందరి సహకారంతో ఆర్టీసీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆర్టీసీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టీసీలో ప్రైవేట్ అద్దె బస్సులు భాగస్వాములైనందుకు వారికి అభినందనలు తెలిపారు. కార్మికుల చిన్న చిన్న సమస్యలకు మానవతా దృక్పథంతో పరిష్కరించాలని అన్నారు. ఆర్టీసీలోని 43 వేల మంది ఉద్యోగులు నిబద్ధత, క్రమశిక్షణతో పని చేస్తూ లక్షలాదిమంది ప్రయాణి కులకు కిలోమీటర్లు ప్రయాణించి ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానా లకు చేరుస్తున్నారని అన్నారు. కొత్త బస్సులు, సిబ్బంది నియామకాలు త్వరలో చేపట్టను అంటూ తెలిపారు. ఆర్టీసీలో సంస్కరణల కోసం సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు.ఆర్టీసీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలకు త్వరలో పరిష్కారం చేయనున్నట్లు, జనవరి 31న ఆర్టీసీ కార్మికులకు మంచి శుభవార్త తెలియజేయునన్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం 45 మందికీ కారుణ్య నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.రఘునందన్ రావు, ఈడి అడ్మిన్ ఎస్ కృష్ణ కాంత్, కరీంనగర్ ఆర్ఎం ఎన్. సూచరిత, డిప్యూటీ ఆర్ ఎం లు భూపతి రెడ్డి, సత్యనారాయణ, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ విలాస్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పర్సనల్ ఆఫీసర్ చంద్రయ్య సెక్యూరిటీ ఆఫీసర్ బాపూరావు డీవీఎంలు, డిపో మేనేజర్లు, ఉద్యోగులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని వినతి పత్రం అందజేత

**సూర్య చిగురు మామిడి**

మండలంలోని ఇందుర్తి గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనకు విచ్చేసిన రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆదివారం ఆశ వర్కర్లు వినతి పత్రం అందజేశారు. ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం నిర్ణయం చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా అనేక ప్రభుత్వాలను కోరిన తమ డిమాండ్ పరిష్కారం కాలేదని ఉద్యమ నాయకులైన మీరు మా డిమాండ్ ను పరిష్కరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఇందుర్తి గ్రామంలో ఆశా వర్కర్స్ వినతి పత్రం అందజేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరేళ్ల శ్రీలత మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ఫిక్స్ వేతనంకి నోచుకోకుండా పారితోషికం పేరుతో అనేక శ్రమ దోపిడీలకు గురవుతున్నామనీ పని భారము తిరగడమే కాక డిపార్ట్మెంట్ కు సంబంధంలేని అనేక రకమైన పనులను నిత్యం చేస్తున్నాం ప్రభుత్వం చేపట్టిన ప్రతీ కార్యక్రమాలలో ముందుండి పనిచేయడం వల్ల





ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ వర్కర్స్ గా గుర్తించింది



కానీ మమ్మల్ని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం కార్మికులుగా గుర్తించకుండా, కనీస వేతనం అమలు చేయకుండా, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలను పొందకుండా అనేక శ్రమ దోపిడీలకు గురవుతున్నామని ఆరోపించారు. ఫిక్స్ వేతనం 18000 నిర్ణయం చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలనే పలు డిమాండ్లతో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పద్మ,నాయకులు సహేద, తార,లక్ష్మి, కమల,నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క - సారక్క జాతర పనులు ప్రారంభించిన చైర్మన్

**సూర్య శంకరపట్నం**



మండల కేంద్రంలోని సమీపం దూరంలో గల సమ్మక్క – సారలమ్మ జాతర త్వరలో జరగబోయే జాతర నిమిత్త ఆదివారం నాడు ఆ స్థలం వద్ద పనులను ప్రారంభించిన కమిటీ చైర్మన్ గుర్రం స్వామి గౌడ్, మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులు ఇబ్బంది కలగకుండా సమ్మక్క సారలమ్మ గద్దల చుట్టూ పడారి గోడ పనులను నీటి సౌకర్యాలను, జాతర పర్యావరణ పరిశుభ్రత పనులను ప్రారంభించామని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, గుర్రం బుచ్చయ్య గౌడ్, బొంగోని తిరుపతి గౌడ్, మేకల కోటి, మేకల కుమార్, తదితరులు ఉన్నట్లు వారు తెలిపారు.

# పివి జిల్లా సాధన కోసం కృషి

## - ప్రణవ్ బాబు

సూర్య, హుజురాబాద్



దేశ పరిపాలనలో ఒక మైలురాయిగా నిలిచిన పివి పేరుతో జిల్లా ఏర్పాటు చేయడం అవసరమని, ప్రజల ఆకాంక్ష మేరకు జిల్లా సాధన కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం హుజురాబాద్ సిటీ సెంటర్ లో పివి జిల్లా సాధనా సమితి ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ పివి నరసింహారావు మా కుటుంబానికి అత్యంత ఆప్తుడని, దగ్గర బంధువు అని, ఇంతే కాకుండా ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు పని చేయాలి కాబట్టి వారి కోరికను నెరవేర్చే క్రమంలో నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల సమయంలో జమ్మికుంట సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా సాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. ఇటీవల జరిగిన సమావేశంలో కూడా అధిష్టానం దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. పివి జిల్లా అనే పదం, పివి చరిత్ర తెలుసుకోవడం భావితరాలకు ఒక జ్ఞాపకంగా పివి జిల్లా ఏర్పడాలని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా హుజురాబాద్ ను జిల్లా గా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో జిల్లాల డి లిమిటేషన్ కమిటీ వేస్తున్నారు. అందులో హుజురాబాద్ జిల్లా కోసం మా వంతు ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పివి జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు సదానందం, ఆవునూరు సమ్మయ్య, పొడిశెట్టి వెంకటరాజాం, పలువురు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## - కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ నగరపాలక సంస్థ 1వ డివిజన్ పరిధిలోని చంద్రపురి కాలనీలో పీఎం విశ్వకర్మ యోజన, ఆయుష్మాన్ భారత్ పథకాల నమోదు కార్యక్రమం జరిగింది . ఇట్టి నమోదు కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర సంక్షేమ పథకాలను డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీఎం విశ్వకర్మ యోజన రిజిస్ట్రేషన్ అనంతరం ఎంపికైన అభ్యర్థులకు రూ.15,000 గ్రాంట్ , మొదటి విడతలో రూ. 1 లక్ష మరియు రెండవ విడతలో రూ. 2 లక్షల రుణం అందుతుందని తెలిపారు. అలాగే ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా రూ. 5 లక్షల ఉచిత వైద్య సదుపాయం అందుతుందని డివిజన్ లోని అర్హులైన ప్రజలందరూ ఇట్టి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలోవార్షిక క్రీడోత్సవ వేడుకలు ,

సూర్య,కరీంనగర్ రూరల్



స్థానిక మంకమ్మ తోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో విక్టరీ కార్నివల్ పేరుతో ఆదివారం వార్షిక క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ ఉత్సవాలను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సంధర్భంగా తల్లిదండ్రులకు, అమ్మమ్మలకు, నానమ్మలకు, తాతయ్యల మనోల్లాసానికి ప్రత్యేకంగా ఆటలను రూపొందించి పోటీలు నిర్వహించారు. ఇట్టి పోటీలలో తల్లిదండ్రులు, అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే విధ్యార్థులు చేసిన కరాటే విన్యాసాలు, బాస్కెట్ బాల్ విన్యాసాలు, పారాషూట్ విన్యాసాలు,వివిధ క్రీడా విన్యాసాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పోటీలలో గెలుపొందిన తల్లిదండ్రులకు, అమ్మమ్మలకు, నానమ్మలకు, తాతయ్యలకు, విధ్యార్థిని విధ్యార్థులకు పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇ. ప్రసాద రావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విధ్యార్థిని విధ్యార్థులను చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రస్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, వి.యు.యం. ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్తలు నాజిష్, కీర్తన వ్యాయామ ఉపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులుపాల్గొ న్నారు.

# అ 'పూర్వ' విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్య, వీణవంక

అపురూపమైన ఆ రోజులెంతో అమూల్యమైనవి.. 40 వసంతాల వెనుక దాగిన ఆత్మీయత నేడు ఆహ్వానిస్తోంది. స్నేహపరిమళాలతో ఆనందంగా... పసి ప్రాయపు జీవన ఉషోదయపు వాకిళ్ళలో జ్ఞాన బీజాలెన్నో చల్లుతూ అక్షరాల ఆలింగనంతో నిత్యం ప్రకాశించే ఈ జ్యోతులకు కుసుమ వందనాలు. చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకుని పదో తరగతి పూర్తయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. వీణవంక మండలం బేతిగల్ ప్రాథమికొన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 1981 - 1982 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వీణవంక మండలం లో బేతీగల్ ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు తమపిల్లలు చదువుల గురించి వివరాలు చెప్పుకుంటు ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# పరిసరాలను శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

సూర్య, జమ్మికుంట రూరల్



జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో ఆదివారం 5వ రోజున మాచనపల్లి గ్రామంలోని పోచమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మాచనపల్లి గ్రామ శివారులోని పోచమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి చెత్తను తొలగించి శుభ్రం చేశారు. అంతేకాకుండా దేవాలయ పరిసరాలలో హరితహారంలో నాటిన మొక్కలకు గుంతలు చేసి రక్షణ వలయాలను ఏర్పాటు చేశారు. దేవాలయంలో ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ ను శుభ్రపరిచి క్లోరినేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి గ్రామ సర్పంచ్ బొజ్జం కల్పన తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ రాజు రావు, కళాశాల కరస్పాండెంట్ దబ్బెట విజయ - రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, ప్రోగ్రాం ఆఫీసర్లు సాయికృష్ణ, సతీష్ అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

## - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

సూర్య, వీణవంక



గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, లేదంటే ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన కు దిగుతామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ పేర్కొన్నారు. వీణవంక గ్రామపంచాయతీ యూనియన్ మండల కమిటీ సమావేశం మహంకాళి కొమురయ్య అధ్యక్షతన మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, శంకర్ మాట్లాడుతూ మండలంలో 26 గ్రామపంచాయతీలు ఉంటే 11 గ్రామపంచాయతీలలో రెండు, మూడు నెలలు జీతాలు పెండింగ్ ఉన్నాయని, మండల అధికారులు వెంటనే చొరవ తీసుకొని కార్మికులకు పెండింగ్ జీతాలను చెల్లించాలని, ఆయన డిమాండ్ చేశారు. అలాగే గత సంవత్సరం 34 రోజులు సమ్మె చేస్తే కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ఐదు లక్షల ఇన్సూరెన్స్ హామీ అతిగతి లేదని, కనీస వేతనాలు ఇవ్వకుండా ఏళ్ల తరబడి రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నాయని, కొత్తగా వచ్చిన ప్రభుత్వంలోనైనా కార్మికుల కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఫిబ్రవరి 16న జరిగే రాష్ట్రవ్యాప్త సమ్మెను కార్మికులందరు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కండే సదయ్య, కదం కిషన్ రావు, గొడిసెల కొమురయ్య, కార్మికులు రజిత, లక్ష్మి లక్ష్మయ్య, మల్లయ్య, పరమేష్ పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి పూర్వ విద్యార్థులు1998-1999 పదవ తరగతికి చెందిన సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపాద్యాయులు నరసయ్య, విటల్ , అమిత్, నర్సింగరావు, సత్తార్ ఖాళీదు, కృష్ణ, శ్రీధర్, శైలజ, పూర్వ విద్యా కమిటీ చైర్మన్ గడ్డం రమేష్ రెడ్డి, పూర్వ విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులను శాలువులతో సత్కరించడం జరిగింది.

# నెహ్రూ యువకేంద్ర సలహా సభ్యున్ని అభినందించిన ఎంపీ

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ జిల్లా నెహ్రూ యువ కేంద్ర సలహా సభ్యులుగా ఎంపికైన తిమ్మాపూర్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్ కు ఎంపీ బండి సంజయ్ అభినందనలు తెలిపారు.సలహా సభ్యులుగా నియామకమైన తర్వాత ఆదివారం ఎంపీ ని అనిల్ తో పాటుగా పోరండ్ల గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు కలిశారు పూల బొకే తో సన్మానం చేసారు. సలహా సభ్యులుగా నియమించినందుకు ఎంపీ కి జిల్లా, మండల నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

# ఆర్థిక సాయం అందించిన పూర్వ విద్యార్థులు

సూర్య, వీణవంక



శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 2006 - 2007 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆనాటి ఉపాధ్యాయుడు ప్రస్తుతం పాత్రికేయ వృత్తిలో పని చేస్తున్న పత్తి కొండల్ రెడ్డి అనారోగ్యానికి గురికాగ విషయం తెలుసుకున్న విద్యార్థులు ఆరోగ్య ఖర్చులకు నిమిత్తం 30,000 రూపాయలు వారికి అందించారు. ఈ కార్యక్రమంలో నీల శ్రీనివాస్, పోతరవేన రాజ్ కుమార్, మ్యాకల అశోక్, కూన శ్రీనివాస్, పంజుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్య - మానకొండూర్ :

వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. కాగా మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-2010 విద్య సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం అన్నారంలో జరిగింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కుటుంభ సమేతంగా కార్యక్రమానికి హాజరై వారి చిన్ననాటి గ్యాపకాలను గుర్తుచేసుకున్నారు. చదువు చెప్పిన గురువులను పూల బొకేలు అందించి శాలువలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందించి వారి గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం అందరూ కలసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులందరం 15 సంవత్సరాల తర్వాత ఇలా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.చిన్ననాటి విషయాలు గుర్తుకు వచ్చిన వెంటనే అప్పుడు ఉన్న పదవ తరగతి స్నేహితులను కలవాలని భావించి అందరికి సమాచారం ఇచ్చి అందరూ ఒక చోట కలుసుకోవడం జరిగిందన్నారు. పాఠాలు నేర్పిన గురువులు వారి మాటలు-పాఠాలు ఇప్పుడు మాకు ఎంతగానో ఉపయోగపడ్డాయని గురువులు చూపిన మార్గంలో నడవడం ద్వారానే అందరూ మంచి స్థాయిలో ఉన్నామన్నారు. అందురు ఒక చోట కలుసుకోవడం వచ్చిన వారితో ఆనందంగా తమ తమ కష్టసుఖాలు స్నేహితులతో పాలుపంచుకున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నెల్లి మహేష్, వంగల ప్రదీప్, కత్తెర్ల రాజు యాదవ్, విజయ్, గణేష్, బబ్లు, శరణ్య, జ్యోతి, శ్రీలత, మమత, అఖిల, ఉపాధ్యాయులు రామకృష్ణ, శర్మ, భాను, వనజ, రమాదేవి, ప్రేమలత, పాల్గొన్నారు.



# ఘనంగా గంగపుత్రులా ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, మెట్ పల్లి టౌన్**

కోరుట్ల నియోజకవర్గ గంగాపుత్రుల ఆత్మీయ సమ్మేల కార్యక్రమం ఘనంగా ఆదివారం పట్టణంలోని నరేందర్ రెడ్డి గార్డెన్స్ లో నిర్వచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గంగపుత్రుల ఐక్య రాష్ట్ర అధ్యక్షులు కావూరి వెంకటేష్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు మరియు సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరం మరియు జిల్లా డి.ఎఫ్.సి.ఎస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగపుత్ర రాష్ట్ర ఐక్య అధ్యక్షులు కావూరి వెంకటేష్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము గంగపుత్రులకు ఆర్థికంగా బల పడడానికి కృషి చేయాలని వారికి చెరువు ప్రమాదాలలో మరణించిన వారికి ఇన్సూరెన్స్ యాభై సంవత్సరాల పైబడిన వారికి పింఛన్లు ఇవ్వాలని కోరారు. అనంతరం జిల్లా డి.ఎఫ్.సి.ఎస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్



మాట్లాడుతూ (06) రద్దు అలాగే మా గంగపుత్రులకు నూతన వెహికల్స్ చెరువుల అభివృద్ధి , మాకు ఇచ్చే చేపల బదులు నగదు ఇస్తే నాణ్యమైన చేపలు చెరువులో పెంచుకుంటామని అలాగే కోరుట్ల నియోజకవర్గం లో చేపల పిల్లల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ప్రతి గ్రామా సంఘ భవనాలకు ప్రభుత్వం సహాయం చేయాలని కోరుట్ల నియోజకవర్గం లో గంగపుత్ర శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ గంగపుత్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. మీరు చెప్పిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అలాగే ఎమ్మెల్యే లకు ఇచ్చే పది కోట్ల రూపాయలు,మరియు అభివృద్ధి పనులకు కేటాయించిన రూపాయలు మరో పది కోట్లు, నియోజకవర్గ ఇన్చార్జిలకు కేటాయించిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. వాటిలోనీ పది కోట్ల రూపాయలను నియోజకవర్గంలోనీ పలు గంగపుత్ర కమిటీ, కమిటీహాలులకు సహాయం చేస్తానని నియోజకవర్గ సమస్యలు మన జిల్లా ఇన్చార్జి ఉత్తమ్ కుమార్ కు తెలియజేసి అన్ని సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పద్రే శంకర్, రాజు, ఎల్లా శ్రీనివాస్, పల్లికొండ భూమేష్, సముద్రాల రూప, శ్రీనివాస్, లచ్చయ్య ,రాజయ్య, గంగపుత్ర సర్పంచులు, ఎంపిటిసిలు,ముఖ్య నాయకులు గంగపుత్రులు పాల్గొన్నారు

## టీఆర్ నగర్ మినీ భారత దేశం ఐక్యతకు నిదర్శనం

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల మున్సిపల్ పట్టణంలోని టీఆర్ నగర్ మినీ భారత దేశమని, ఐక్యతకు నిదర్శనమని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. టి ఆర్ నగర్ లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో బీ ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో మాజీ సర్పంచ్ కొండా శ్రీనివాస్, కొండా శారద, కుల సంఘాల నాయకులు, మహిళలు, యువకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనారోగ్యంతో మృతి చెందిన చిట్యాల అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. గత ఎన్నికల్లో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా అందరం కలిసికట్టుగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలిపించుకుంటామనీ ప్రజలు ముక్తకంఠంతో నినదించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో ఇళ్లు లేని నిరుపేదలకు నర్సింగ్ పూర్ గ్రామ శివారులోని భూమి సేకరించి, టీఆర్ నగర్ ఏర్పాటు చేసినం అన్నారు. ఉగాది పండుగ నాటికి రేషన్ కార్డులు అందిస్తాం అన్నారు. ఏ సమస్య ఉన్న నేరుగా నాకు ఫోన్ చేయండి మీ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జున్నా రాజేందర్, సిరాజ్, రాజిరెడ్డి రవి, శ్రీనివాస్ తిరుపతి, నరేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధన భవిష్యత్తు తరానికి దిక్సూచి

**- డా అట్ల శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య జగిత్యాల టౌన్**

అంతర్జాతీయ ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారి సెంటర్ లో ఆదివారం రిసెర్చ్ స్కాలర్ డా అట్ల శ్రీనివాస్ రెడ్డి కి సెంటర్ ఫర్ అకడెమిక్ రిసెర్చ్ డైరీ ని, క్యాలండర్ ను సెంటర్ ఇంచార్జీ బి.కే.మీనాక్షి, మహిళా డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.కే. రజనీ బహుకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పరిశోధన భవిష్యత్తు తరానికి దిక్సూచి వలే పని చేస్తుందని, దేశ అభివృద్ధిలో పరిశోధన ఆవిష్కరణలు కీలక పాత్ర పోషిస్తాయి. చిన్న చిన్న పరిశోధనలే గొప్ప ఆవిష్కరణలకు దోహదం చేస్తాయి అని అన్నారు. ఆవిష్కరణలకు నిలయంగా అంతర్జాతీయ ఆధ్యాత్మిక సంస్థ ప్రజాపిత బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం పని చేస్తుందని సెంటర్ ఇంచార్జీ బి.కే. మీనాక్షి తెలిపారు. రానున్న రోజుల్లో దేశం ఎదురో కనున్న సవాళ్లను పరిష్కరించడానికి పరిశోధన ఆవిష్కరణ వ్యవస్థలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని రిసెర్చ్ స్కాలర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి కి మహిళా డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రజనీ సూచించారు. ఈ సందర్భంగా రిసెర్చ్ స్కాలర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి సెంటర్ ఫర్ అకడెమిక్ రిసెర్చ్ ప్రజాపిత బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయంనకు ప్రత్యేక మైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాబా సేవకులు పాల్గొ న్నారు.

## నేడు జగిత్యాలకు రానున్న మాజీ మంత్రి హరీష్ రావు

**సూర్య జగిత్యాల టౌన్**

ఈ నెల 29 సోమవారం జగిత్యాల పట్టణం లోని పద్మ నాయక కళ్యాణ మంటపం లో నిజామాబాద్ పార్లమెంట్ స్థాయి సన్నాహక సమావేశం సందర్భంగా జగిత్యాల నియోజక వర్గ స్థాయి బి అర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ సందర్భంగా పద్మ నాయక కళ్యాణ మంటపం లో ఏర్పాట్ల ను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరిశీలించారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు అండగా ఉంటాం

**- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



ఆర్టీసీ ఉద్యోగులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణం లోని ఎల్ జి గార్డెన్స్ లో ఆదివారం జగిత్యాల జిల్లా రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొని విశ్రాంత మహిళ ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్ టి సి ఉద్యోగుల పక్షాన గత తెలంగాణ సర్కార్ నిలిచిందన్నారు. డిపో దగ్గర రోడ్డు కోసం నిధులు మంజూరు అయ్యాయి అని పని మిగిలి ఉంది అని,అర్ టి సి కార్మికుల కోసం అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది అని గుర్తు చేశారు.అర్ టి సి విశ్రాంత ఉద్యోగుల సమస్యలు మంత్రి ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయటం వల్ల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి గా ఏర్పాటు జరిగింది అని, భీద మధ్యతరగతి ప్రజలకు,విశ్రాంత ఉద్యోగులకు మెడికల్ కాలేజీ ,సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి మాజీ సర్పంచ్ మృతి

**- పరామర్శించిన ఎమ్మెల్యే**

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం తాళ్ళ ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు ఎల్లారెడ్డి ఆదివారం ప్రమాదవశాత్తూ బావి లో పడి మృతి చెందాడు. మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు నారపాక రమేష్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,తక్కల పల్లి సర్పంచ్ జైపాల్ రెడ్డి,నాయకులు నర్సింగా పూర్ శేకర్ రెడ్డి,గంగారెడ్డి,భుమేష్, పులి మల్లేశం గౌడ్,తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి 25 లక్షలు నిధులు మంజూరు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామ పంచాయితీ భవనం శిథిలావస్థకు చేరిందని, నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ నెల 25న లేఖ రాశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుండి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ లేఖలో పేర్కొన్నారు.అంతర్గాం గ్రామ పంచాయితీకి నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుండి నిధులు మంజూరు చేస్తూ కలెక్టర్ ప్రొసీడింగ్స్ జారీ చేశారు.గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కి అంతర్గాం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.






## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య ఎండపల్లి**

విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిది అని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. చెగ్యాం జిల్లా పరిషత్ హై స్కూల్ 2005-2006బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సంతోష్ కుమార్ ,, రామయ్య , లక్ష్మన్ , మనోహర్, వసంతరావు, ఉపాధ్యాయులు హాజరయ్యారు, పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా . ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు పాఠశాల పూర్వ విద్యార్థులంతా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా ఆత్మీయ కలయిక చేసుకుంటూ విద్యార్థులందరూ సంతోషంగా గడిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, మెట్ పల్లి**

జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో చదివినా బీకాం 2018-2011సంవత్సర పూర్వ విద్యార్థిని, విద్యార్థులు అందరూ కలిసి ఆదివారం పట్టణంలోని మనోహర్ గార్డెన్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు సాయి, నవీన్, గంగాధర్ లు ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. అనంతరం వీరందరిని శాలువాలతో విద్యార్థులందరూ కలిసి సన్మానం చేశారు. విద్యార్థులందరూ కలిసి కళాశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలని నెమరువేసుకుంటూ ఎంతో ఆనందించారు. అలాగే ఉపాధ్యాయులు అందించిన క్రమశిక్షణ, విద్యా వల్లే ఈరోజు మంచి స్థాయిలో ఉన్నామని ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముక్క నరేష్, అరుణ్, రవి, గోపి, రమేష్, శివ, అనిల్ తదితర పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## వైభవంగా మండలారాధన పూజ మహోత్సవం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాణ ప్రతిష్టాపన జరిగి ఈరోజు వరకు 41 రోజులు గడిచి (మండలం) పూర్తి చేసుకొని ఆదివారం రోజున మూల విరాట్ కు, ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకం ఘనంగా సుదర్శన హెూమం తదుపరి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది ఇట్టి పూజ కార్యక్రమాలు ఉఎఎ వేఎఎ జగన్నాథం విష్ణువర్ధనాచార్యులు, వారి శిష్య బృందం, ఆలయ అర్చకులు నాగరాజు, రమేష్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో వేద పండితులు అర్చకులు, దాతలు, నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామస్థులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

కారు సర్వీసింగ్‌కే వెళ్ళింది

# రెట్టింపు వేగంతో ముందుకు దూసుకుపోదాం

**- సిరిసిల్ల నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ - నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉంటాం**

**- పార్టీ పాటిష్టతకి ఇకనుంచి అధిక సమయం - తప్పు నాదే కావచ్చు ..సరిదిద్దుకుంటా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

బిఆర్ఎస్ కారు సర్వీసింగ్ కే వెళ్ళింది మళ్ళీ మరింత రెట్టింపు వేగంతో దూసుకుపోదాం అంటూ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు. ఆదివారం సిరిసిల్లలో జరిగిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గం నుండి కాకుండా మరోచోట నుంచి పోటీ చేస్తారన్న వార్తలను ఖండించారు. సిరిసిల్ల ప్రజల దయతో 15 ఏండ్లు గెలిచానని, సిరిసిల్ల ప్రజలకే సేవలందిస్తానని అన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్న కేటీఆర్, ఎన్నికల్లో ఓటమి స్పీడ్ బ్రేకర్ మాత్రమేనన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం రెండు శాతం ఓట్లతో మాత్రమే ఓడిపోయామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుదాం అని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి అధికారంలో కి వచ్చారన్న కేటీఆర్,ఆ హామీలను అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చి నిన్నటికి 50 రోజులు అయ్యిందని, అప్పుడే గ్రామాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం కంటే కెసిఆర్ ఉంటే బాగుండేది అని అనుకుంటున్నారన్నారు.ప్రజలు ఇచ్చిన ప్రతిపక్షపాత్రను నిర్మాణాత్మకంగా పోషిస్తామని ఆ పాత్రలో కూడా రాణిస్తామని ఈ సందర్భంగా కేటీఆర్ వెల్లడించారు. పార్టీలో కొన్ని తప్పులు జరిగి ఉండొచ్చు అన్న కేటీఆర్ నావల్ల కూడా తప్పులు జరిగి ఉండొచ్చు అన్నారు ఇకపై పార్టీ పటిష్టతకు పూర్తి సమయాన్ని వెచ్చిస్తూ తప్పులను సరిదిద్దుకుంటామని కార్యకర్తలకు కేటీఆర్ హామీ ఇచ్చారు. గులాబీ జెండా కనపడకుండా చేస్తామని ఒక బుడ్డరఖాన్ మాట్లాడుతున్నారన్న కేటీఆర్ ఇలాంటి బెదిరింపులకు భయపడమన్నారు. కాలనాగులై కాటేస్తాం జాగ్రత్త అంటూ హెచ్చరించారు. బిఆర్ఎస్ కు చెందిన 39 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తామని, నెరవేచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్భందిస్తామన్నారు. పార్టీలో కొంతమంది ప్రలోభాలకో, భయాలకో వెళ్ళిపోతున్నారని దానివల్ల పార్టీకి నష్టం లేదన్నారు. ఒక్క నాయకుడు పోతే 100 నాయకులను తయారు చేసుకుందామని, ఆ





భాధ్యత నాదేనని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. పోయింది అధికారం మాత్రమే నని పోరాట పటిమను పోలేదన్నారు. ప్రజలు మనకు రెండు సార్లు అధికారం ఇచ్చారని, ప్రజల గురించి ఎవరు తప్పుగా మాట్లాడొద్దని కార్యకర్తలకు సూచించారు. రానున్న ఎన్నికల్లో కార్యకర్తల కంటే ఎక్కువగా కష్టపడి పని చ్చేస్తాని హామీ ఇచ్చిన కేటీఆర్, అందర్నీ గెలిపించుకోవాల్సిన బాధ్యత తనదేనన్నారు. ఎంపీగా బండి సంజయ్ నియోజకవర్గానికి వెళ్లి చేయలేదన్న కేటీఆర్,బండి సంజయ్ ఒక్క బడి, గుడి తెచ్చిండా, నేతన్న , గీతన్నకు ఒక్క పని అన్న చేశాడా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి,సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## రాజన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పి.శ్రీసుధ కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. స్వామి వారి మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పూజల అనంతరం ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు.

## ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గొడిసెల దేవయ్య యాక్సిడెంట్ లో ప్రమాదవశాత్తు మరణించగా అతని కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ పక్షాన రెండు లక్షల రూపాయల చెక్కును బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు, బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు చేతుల మీదగా అందించారు.ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ఎంపీపీ పడిగల మానస రాజు సర్పంచ్ గుడిసెల నీరజ ఎల్లయ్య ఎంపిటిసి పూర్మాని కనక లక్ష్మీ లక్ష్మారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కర్నె బాలయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఫ్యాక్ చైర్మన్ బండి దేవదాస్ రామ్ రెడ్డి తిరుపతి మహేష్ దేవయ్య సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామి జాతర లో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తాండ్రియాల ఆదివారం జరిగిన మల్లిఖార్జున స్వామి కల్యాణంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పూర్ణుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మల్లిఖార్జున స్వామినీ వేడుకున్నట్లు తెలిపారు.భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. సాయంత్రం భక్తులు అధిక సంఖ్యలో బోనాలను స్వామివారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో సర్ప%శీ%చు గడీల గంగా ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పిసిసి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అజీమ్, కాంగ్రెస్ మండల అద్యక్షుడు కాయిధి నాగరాజు, జవ్వాజి చౌదరి,ఉరుమళ్ళ చారి, కల్లేడ గంగాధర్, పులి హరి ప్రసాద్, ఆకుల సంతోష్,బైరా మల్లేష్, కూన శ్రీనివాస్ , వేలిచాల సత్యనారాయణ, కడారి శ్రీనివాస్, నక్క నర్సయ్య, ప్రేమ్ కుమార్, భక్తులు తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్సై ని కలిసిన వివిధ గ్రామాల సర్పంచులు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి నూతన సబ్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శ్రీకాంత్ నాయక్ ను ఆదివారం మండల ములోని వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఎస్సై శ్రీకాంత్ కు శుభాకాంక్షలు తెలిపారు.సర్పంచులు సత్యనారాయణ రెడ్డి, చిందం రమేష్ , రామిడి శ్రీనివాస్, బూర్గుల నందయ్య, నాయకులు ఆరేపల్లి రాజు, గుంటి శంకర్, కొప్పుల స్వామి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలో పలు కమ్యూనిటీ భవనాలను ఎమ్మెల్యే మేడ పల్లి సత్యం ఆదివారం ప్రారంభిం చారు. దేశాయిపేట గ్రామంలో నూతన ంగా నిర్మాణం చేసిన మహిళా సంఘం, గొల్ల కుర్మ సంఘం, గౌడ సంఘం, అంబేద్కర్ సంఘ భవనాలతో పాటు వైకుంఠధామాన్ని శాసనసభ్యులు పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంట రవి, ఎంపిటిసి కూకట్ల తిరుపతి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, పెరుమాండ్ల రవీందర్, జక్కన్న, మోహన్ గౌడ్, శేఖర్ గౌడ్, ఎల్లాల ఆదిరెడ్డి, సోమిడి శ్రీనివాస్, మచ్చ రమేష్, మొగిలి రమేష్, పెద్ది రాజేందర్, నిజానపురం చందు, శ్రీనివాస్, జహంగీర్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య కొడిమ్యాల/ గంగాధర**



కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గం లోని గంగాధర సింగిల్ విండో ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో 12 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం నారాయణపూర్ లో 9.2 లక్షలతో నిర్మించిన యాదవ సంఘ భవనం, మహిళా సంఘ భవనం, 13.5 లక్షలతో నిర్మించిన గౌడ సంఘ భవనం, రంగరావుపల్లి లో 12.6 లక్షలతో నిర్మించిన ఆధునిక వైకుంఠధామాసని ప్రారంభించారు. రంగారావుపల్లి లో 4.6 లక్షలతో నిర్మించనున్న రెడ్డి సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. మల్లాపూర్ లో ఏర్పాటుచేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ అభివృద్ధి మంత్రంగా, ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలనీ, గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని చొప్పదండి నియోజకవర్గం ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఒడ్డెర సంఘం అధ్యక్షునిగా ఇసాక్

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన పల్లపు ఇసాక్ వేములవాడ నియోజకవర్గ వడ్డెర అధ్యక్షులు గా ఎన్నికయ్యారు, సోమవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా ఇసాక్ ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా ఇసాక్ మాట్లాడుతూ తనను వేములవాడ నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షునిగా నియమించిన ప్రతి గ్రామ వడ్డెర కులానికి,అలాగే రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ఆయిల్ మల్లు కు, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోధస్ నర్సయ్య కు జిల్లా అధ్యక్షుడు పల్లపు లక్ష్మణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

**సూర్య చందుర్తి**

గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం రోజున ముగిసింది ఈ టోర్నమెంట్ లో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన జట్లకు స్థానిక ఎంపీటీసీ పులి రేణుక సత్యం బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో క్రీడల కార్యనిర్వాహన బాధ్యులు సీనియర్ పాత్రికేయులు అజీమ్ కాంగ్రెస్ నాయకులు మల్లేశం లక్ష్మణ్ క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## విధులలో చేరిన గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ నక్క ప్రసాద్ రావు ఆదివారం విధులలో చేరారు. ఈయన ఇంతకు ముందు గోదావరిఖని వన్ టౌన్ లో రెండో సీఐ గా పని చేశారు. విధులలో చేరిన సీఐ ప్రసాద్ రావు కి పలువురికి అభినందనలు తెలియజేశారు.

# ప్రజాహిత పాలననే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - పల్లె దవఖానాలు, భోజనశాల ప్రారంభోత్సవం - గ్రామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం**

**సూర్య రుద్రంగి**

ప్రజాహిత పాలననే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ప్రజా ప్రతినిధులతో కలిసి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన రెండు పల్లె దవఖానాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన భోజనశాల, ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో నిర్మించిన భోజనశాల, లైబ్రరీ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ఇప్పటివరకు ప్రజా సంక్షేమ ఒకవైపు, ప్రభుత్వ పథకాలు అమలు చేసే విధంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వేములవాడ నియోజకవర్గం లోని రుద్రంగి అతిపెద్ద గ్రామపంచాయతీగా ఉందని దీన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. నిన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఈ ప్రాంత సమస్యలను పరిష్కరించే విధంగా త్వరతీగతన చర్యలు చేపట్టాలని కోరడం జరిగింద న్నారు. తొందర్లోనే కలికోట సూరమ్మ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువ పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అగ్రహారం మహిళ డిగ్రీ కళాశాలలో విద్యార్థునిలకు



హాస్టల్ ను నిర్మాణం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడం జరిగిందన్నారు. ఈ ప్రాంతం పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉన్నానని ఈ ప్రాంతానికి ఏది చేయాలో దశలవారీగా అన్ని చేసే విధంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను చేపట్టడం జరుగుతుం దన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో త్వరలోనే మరిన్ని పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. పర్యటనలో రుద్రంగి ప్రజలు తాగునీటి అవసరాలను తన దృష్టికి తీసుకువ చ్చారని వాటికి వెంటనే నిధులు మంజూరు చేయడం జరిగిందని పనులను ప్రారంభించే విధంగా అధికారులను ఆదేశించానని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణం, అంగన్వాడి భవనాలకు నిధులు, కమ్యూనిటీ భవనాలకు నిధులు కోరాలని వాటికి వెంటనే ప్రతి పాదాల రూపొందించి అందించాలని అధికారులను ఆదేశించాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీకాలం ఈనెల 31వ తేదీ ముగియడంతో సర్పంచ్ తర్రె ప్రభలత-మనోహర్ తో పాటు పాలకవర్గాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో శాలువాలతో వారికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీద సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగం స్వరూప రాణి, జెడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ గంగారాం, సర్పంచ్ తర్రె ప్రభలత, ఎంపీడీవో మాలోత్ శంకర్, ఏఇ మనోహర్, వైద్యులు సంపత్ కుమార్, లక్ష్మీప్రసన్న, అర్చన, ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాందాస్, ఉప సర్పంచ్ బైరి గంగ మల్లయ్య, నాయకులు తర్రె మనోహర్, చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సామ మోహన్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, మాడిశెట్టి అభిలాష్, గండి నారాయణ, పల్లి గంగాధర్, గంగ మహేష్, కేసిరెడ్డి నర్సారెడ్డి, చెప్యాల గణేష్, దయ్యాల కమలాకర్, లచ్చిరెడ్డి, గుగ్గిళ్ళ వెంకటేశం, ఇప్ప మహేష్, పూదరి మహిపాల్, తర్రె లింగం, గంధం మనోజ్, దయ్యాల శ్రీనివాస్, ఏఎన్ఎంలు విజయ, రాజేశ్వరి తోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రానికి పోటెత్తిన భక్తులు



**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు పోటెత్తారు. సమ్మక్క సారలమ్మ భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకోవడంతో పరిసరాలన్నీ సందడిగా మారాయి. తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు పాల్గొన్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు. పరివార దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సమస్యల సాధన కోసం కోదండరాంకు వినతుల వెల్లువ

**సూర్య, హుజురాబాద్**



గత ప్రభుత్వం పరిష్కరించని అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళ్లి పరిష్కరిం చాలని కోరుతూ పలువురు ఉద్యోగ, కార్మిక క్వాలిఫైడ్ టీచర్ల సంఘాలు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం హుజురాబాద్ లో పీవీ జిల్లా సాధన సమితి సదస్సుకు ఆయన వచ్చిన సందర్భంగా 25 సంవత్సరాలుగా తమకు అన్యాయం జరిగిందని, ఉద్యోగాలు ఇవ్వాలని తాము చేస్తున్న పోరాటాన్ని గుర్తించి ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తీసుకొని వెళ్లి ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ డీఎస్సీ - 1998 క్వాలిఫైడ్ టీచర్లు, రాష్ట్రంలో 44,000 మంది ఆర్టీసీ కార్మికులు డిఏలు రాక, జీతాలు పెరగక, పని భారం ఎక్కువ, కార్మిక సంఘాలు లేక అధికారుల టార్చర్లతో బాధలు పడుతున్నామని, వీటిని ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావాలని, ఆర్టీసీ కార్మికులు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సిఆర్పి సంఘ నాయకులు, భార్యాభర్త లు వేరువేరు ప్రాంతాల్లో ఉండి ఉద్యోగాలు చేస్తూ ఇబ్బందులు పడుతున్నామని తమకు న్యాయం చేయాలంటూ స్పౌజ్ ఉద్యోగులు 317 జీవో వల్ల తాము నష్టపోయామని, వాటిని పరిష్కరించాలని కోరుతూ పలువురు ఉద్యోగులు ఆయనకు వినతి పత్రం అందజేశారు. కాగా ఈ సందర్భంగా మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని కోదండరాం వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ - 98 క్వాలిఫైడ్ టీచర్ల సంఘం నాయకులు పిట్టల సంజీవ్, చంద్రమౌళి, సమ్మయ్య, ఆర్టీసీ కార్మికులు టీఎస్ సింగ్, వేల్పుల ప్రభాకర్, సాదుల కిషోర్, సిఆర్పి సంఘ నాయకులు గూండా రాజిరెడ్డి, రవిబాబు, అమరేందర్, సుదామన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు రవాణా సంస్థను బలోపేతం చేస్తాం

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతో ఆర్టీసీ బస్సులకు డిమాండ్ పెరిగిందని, ఇంకా ఆర్టీసీ ని బలోపేతం చేస్తామని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు వర్తింపజేసెలా కృషి చేస్తానని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎల్జీ గార్డెన్ లో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ విశ్రాంత



ఉద్యోగులు కూడా రేషన్ కార్డు పొందటానికి అర్హులేనని చెప్పారు. రేషన్ కార్డ్ ద్వారా పొందే ప్రభుత్వ సౌకర్యాలు విశ్రాంత ఉద్యోగులకు సైతం కల్పిస్తామన్నారు. విశ్రాంతఉద్యోగులకు విద్య, వైద్య సేవలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి బస్సులను పెంచేందుకు కృషి చేస్తానని జీవన్ రెడ్డి తెలిపారు. విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ పొందేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానని, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య సేవలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.

## మహనీయుల చిత్రపటాలను మంత్రికి అందజేసిన రఘునాథ్ రెడ్డి

**సూర్య చిగురుమామిడి**

చిగురు మామిడి మండలంలోని గునుకుల పల్లె నూతన గ్రామపంచా యతీ భవనం ప్రారంభోత్సవ సందర్భ ంగా లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి మహనీయుల చిత్రపటాలను నూతన గ్రామపంచాయతీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ గునుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి కార్యదర్శి శ్రావణ్ కుమార్ లకు మహనీయుల చిత్రపటాలు చేశారు. అంతకుముందు మొట్టమొదటిసారిగా మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామానికి రావడంతో లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంత్రికి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కి కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సేవలను కొనియాడుతూ ట్రస్ట్ చైర్మన్ రఘునాథ్ రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువాతో సన్మానించి అభినందించారు. రానున్న రోజుల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు చేయాలని కొనియాడారు. ఈ



కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినిత జడ్పిటిసి గికురు రవీందర్ సామాజిక సేవకురాలు కరుణాకంటి మంజులారెడ్డి తాసిల్దార్ నరేందర్ ఎంపీడీవో నరసయ్య వైస్ ఎంపీపీ బెతి రాజు రెడ్డి సింగల్ విండో వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి ఉపసర్పంచ్ కోన పోశయ్య వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు వార్డు సభ్యులు కొమ్మెర భూపతిరెడ్డి, గురుకుల శ్రీకాంత్ రెడ్డి, విజయ, సాగరిక, సువర్ణ కోఆప్షన్ సభ్యులు గాదె బాల్ రెడ్డి సావిత్రి సది కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిటుమల్ల రవీందర్ దాసరి ప్రవీణ్ కుమార్ ఆదర్శ రైతులు గునుకుల భాస్కర్ రెడ్డి చిట్యాల బాలిరెడ్డి తిరుమల్ రెడ్డి గునుకుల రాజేశ్వర్ రెడ్డి చింతపూల నరేందర్ అందే సురేష్ ఇందుర్తి ఉపసర్పంచ్ తోట సతీష్ విష్ణు డాక్టర్ శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగులో రైతులు ముందుండాలి

**- మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు - పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**

**సూర్య - సుల్తానాబాద్**

రైతులు ఆయిల్ ఫామ్ సాగులో ముందుండాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామంలో ఆదివారం పర్యటించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు 22 లక్షల నిధులతో నిర్మించిన రైతు వేదిక, 3.4 లక్షల నిధులతో సేంద్రియ ఎరువుల కేంద్రం, 12.6 లక్షలతో నిర్మించిన వైకుంఠ దామం, 20 లక్షలతో నిర్మించిన దుకాణాల సముదాయం తోపాటు గ్రామంలో నిర్మించిన రీడింగ్ రూమ్‌లను పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు, ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతు వేదికను వినియోగిస్తూ లాభదాయక పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి , వాటి సాగు విస్తీర్ణం పెరిగేలా చూడాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. సేంద్రియ ఎరువుల కేంద్రం ద్వారా ఉత్పత్తి చేసే ఎరువులను స్థానిక రైతులకు



అందించాలని, రసాయన ఎరువులను అధికంగా వినియోగిస్తే వచ్చే నష్టాలను రైతులకు వివరించాలని మంత్రి తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ చదువుకోవాలనే ఉద్దేశంతో నిర్మించిన పాఠకుల రీడింగ్ రూమ్ ను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచిం చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు, గ్రామ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్ రావు, ఉప సర్పంచ్ ఆకుల హరీష్ గౌడ్ లతో పాటు ప్రజాప్రతినిధులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, సంభందిత అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ఒక బ్రహ్మాస్త్రం....

## - డైరెక్టర్ మొహమ్మద్ సలీం....

**సూర్య,మెట్ పల్లి టౌన్**

ప్రజాస్వామ్యం లో సమాచార హక్కు చట్టం బ్రాహ్మాస్త్రం లాంటిదని ఎలాంటి అవినీతినైనా కూకటి వేళ్ళతో లాగేస్తుందని సమాచారం హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మరియు మాజీ మేజిస్ట్రేట్ మహమ్మద్ సలీం అన్నారు. మహాత్మా జ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఆదివారం సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సునూ నిర్వహించారు. ఈ సందర్బంగా డైరెక్టర్ మహమ్మద్ సలీం మాట్లాడుతూ, భారత ప్రజాస్వామిక ప్రభుత్వం తమ ఆధీనంలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలకు చెందిన పూర్తి



సమాచారన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సమాచార హక్కు చట్టం నీ 2005 లో చేసిందని అన్నారు. ఈ చట్టం ద్వారా ప్రజలకు సాధికారత లభించాలని, ప్రభుత్వ పనిలో అవినీతిని అరికట్టాలని మరియు మన ప్రజాస్వామ్యాన్ని నిజమైన అర్థంలో ప్రజలకోసం పని చేసేలా చేయడం, అవసరమైన నిఘా ఉండేల చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ శాఖల నుండి మనకు కావలసిన సమాచారన్ని సెక్షన్ 6(1) ద్వారా తెల్ల కాగితం పై దరఖాస్తు రాసి సంబంధిత అధికారికి ప్రత్యక్షంగా గాని, రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా గాని సమర్పించి, ఆ రోజునుండి ముప్పై రోజులలో తగు సమాచారాన్ని పొందవచ్చని తెలిపారు. ఒకవేళ సమాచారాన్ని ఇవ్వని యెడల మొదటి అప్పిలేట్ కి దరఖాస్తు చేసుకోవాలని, తద్వారా 45 రోజులలో సమాచారన్ని పొందవచ్చని తెలిపారు. అయినా ఒకవేళ సమాచారన్ని ఇవ్వని యెడల, సెకండ్ అప్పిలేటుగా సమాచార కమీషనరేట్ కు దరఖాస్తు చేసుకోగ, వారిద్వారా సంబంధిత అధికారికి సుమ్మోన్స్ వెళ్ళగా, కమీషనరేట్ ముందు హాజరు అయ్యి వివరణ ఇస్తూ



సమాచారన్ని అందిచ్చాల్సి ఉంటుంది. లేని పక్షాన వారిపై శాఖ పరమైన చర్యలుంటాయాన్ని తెలిపారు. సమాచారహక్కు చట్టంతో పాటుగా విద్యాహక్కు చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, గృహహింస చట్టల తో పాటు విద్యార్థినులకు అవసరమైన చట్టల పై అవగాహన కల్పించారు. తదుపరి విద్యార్థినులకి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ పద్మావతి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సాబీర్ హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామాళ్ళ గంగాధర్, కోరుట్ల ఇంచార్జ్ పరాంకుశం నర్సయ్య, బొద్దుల శ్రీధర్, మహమ్మద్ ఇబ్రహీం, అహ్మద్, నిజామాబాదు మహిళవిభాగం సభ్యులు శబానా నాజిమా మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ను కొందరి వాడిగా చిత్రీకరిస్తున్న అంబర్ పేట సర్పంచ్

### ఆశయాలకు విరుద్ధంగా నడిస్తే సహించేది లేదు

**సూర్య ఎండపల్లి**

మండలంలోని అంబర్ పేట గ్రామంలో అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అందరివాడుగా కాకుండా కొందరికే పరిమితం చేస్తున్నారని, అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో దళిత సంఘాలను విస్మరించడం ఎంతవరకు సమంజసమని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మంతే న లక్ష్మణ్, స్థానిక ఎంపీటీసీ జాడి సుజాత రాజేశం లు మండిపడ్డారు. ఆదివారం మండలంలోని అంబారి పేట గ్రామంలో స్థానిక సర్పంచ్ దుర్గం లక్ష్మీ తిరుపతి ఏకపక్షంగా వ్యవహరించి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ చేయడంపై దళిత సంఘాలు, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్న మహనీయుడని అలాంటి మహాశయుని విగ్రహాన్ని పండగలా ఆవిష్కరణ చేయాలి కానీ స్థానిక సర్పంచ్ ఏకపక్షంగా వ్యవహరించడం భావ్యం కాదని, స్థానిక దళిత ఎంపిటిసి,స్థానిక దళిత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కు కూడా సమాచారం ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తక్షణమే దళిత సంఘాలకు క్షమాపణ చెప్పాలని, అంబేద్కర్ విగ్రహాన్ని దళిత సంఘాలు అధికారుల సమక్షంలో త్వరలోనే వేడుకలా ఆవిష్కరణ చేస్తామని అన్నారు. స్థానిక సర్పంచ్ దుర్గం లక్ష్మీ తిరుపతి దళితులపై వివక్ష చూపుతున్నారని ఇలాంటి ఒంటె దుప్పకూడదు ముందుకు వెళితే దళిత సంఘాలు తగిన బుద్ధి చెప్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం , జిల్లా కార్యదర్శి రేగుంట నరసయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు, దూడ భూమయ్య, కార్యదర్శి బోయిన మధు,జిల్లా సీనియర్ నాయకుడు వర్కపురం రవి ,మండల అధ్యక్షుడు లక్ష్మణ్, మరియు సురేష్, వేమురల్ కుమార్, ఆ రెల్లి బాబురాజు, అనిల్ మహేష్ రాజు ముఖేష్, సతీష్, రవీందర్, శిరీష్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం అందుకున్న ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్

**సూర్య మల్యాల**



గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని ఉత్తమ పోలీస్ ఉద్యోగి ప్రశంస పత్రం మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకం అందుకున్నారు మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోకొండగట్టుగుట్ట పైన విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ శ్రీనివాస్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల మర్యాద పూర్వకంగా సేవలందిచిననేపథ్యంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషచేతుల మీదుగా శుక్రవారం జగిత్యాల లో ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ అందుకున్నారు ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విధి నివారణలో నా సేవలను గుర్తించి ప్రశంస పత్రం కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం చాలా సంతోషం ఉందన్నారు.

## ఆర్జీ-3, ఏపీఏ డివిజన్ లో ప్రశాంతంగా ముగిసిన అధికారుల సంఘం ఎన్నికలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఏ డివిజన్ లలో కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (అధికారుల సంఘం) ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిసాయి. సెంటినరీ కాలనీ లోని (సి.ఎన్.సిఓఏ) క్లబ్ లోని పోలింగ్ కేంద్రం నందు సింగరేణి బ్రాంచ్ కమిటీకి మరియు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల కమిటీలకు నిర్వహించిన ఎన్నికల్లో ఏరియాలో పని చేస్తున్న అధికారులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏరియాలో మొత్తం 221 మంది అధికారులు ఉండగా 198 మంది అధికారులు ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. బ్రాంచ్ కమిటీలో మొత్తం 8 పదవులు ఉండగా 39 మంది, అదే విధంగా ఏరియా కమిటీలో 8 పదవులు ఉండగా 17 మంది పోటీ పడ్డారని అన్నారు. దీనిలో ఏరియా కమిటీ లోని కోశాధికారి పదవికి ఎన్నిక ఏకగ్రీవం అయ్యిందని, కౌంటింగ్ నిర్వహించిన తర్వాత ముఖ్య ఎన్నికల అధికారి ఫలితాలు వెల్లడిస్తారని తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

**సూర్య మల్యాల**

మల్యాల మండల కేంద్రంలో జడ్పీ ఉన్నతపాఠశాలలో 1989 చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మల్యాల మండలం కొండగట్టు లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. గత 34 సంవత్సరాల తర్వాత దాదాపు 60 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యా వివిధఉద్యోగ వ్యాపార రాజకీయ రంగంలో స్థిరపడి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొన్నారు త్వరలోనే ఒక సామాజిక బాధ్యతలో ట్రస్ట్ ను స్థాపించి సేవ చేయాలని గ్రూప్ సభ్యులు సంకల్పించారు. తోటి విద్యార్థులు సహచర విద్యార్థులలో ఆర్థికంగా వెనుకబడిన సహ విద్యార్థులకు చేతును అందించాలని తీర్మానించారు. సమాజంలో ప్రతి ఒక్కరు తమ టెన్త్ బ్యాచ్ ను ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవలు కొనసాగేలా మునుముందు కార్యక్రమాలు చేపడతామని పూర్వ విద్యార్థులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పరమపదించిన గురువులను తోటి విద్యార్థులను స్మరించుకొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బింగి వేణు దూడం శ్రీశైలం, చేపూరి మల్లేశం, ప్రతాప్ నాగేశ్వరరావు, కుంట వెంకటేశంజనగం వెంకటేశం, ఎండి షాకీర్, ఒల్లాల మల్లేశం గౌడ్ గాండ్ల ఆంజనేయులు, ఆత్మకూరు తిరుపతి, నక్క జమున దూస గోదావరి , బోగ గంగజమున, బొగ సరస్వతి బైర్నేని మాలతి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా ఎడ్ల శ్రీధర్ నియామకం

**సూర్య - మానకొండూర్ :**



కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ మండల ఉపాధ్యక్షులుగా లక్ష్మి పూర్ గ్రామానికి చెందిన ఎడ్ల శ్రీధర్ ఎన్నికయ్యారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఆదివారం ఈ ఎన్నిక పత్రాన్ని మండల అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎడ్ల శ్రీధర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన నియామకానికి సహకరించిన జిల్లా, మండల నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్,జిల్లా కార్యదర్శి మీస సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్, జిల్లా కార్యదర్శి ఇర్ఫాన్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి జడల రమేష్ ,యూత్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండ్ర సురేష్, పాల్గొన్నారు.

## 1998 - 1999 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, వీణవంక**



వీణవంకలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 1998 - 1999 వ సంవత్సర పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యాసాగర్ రెడ్డి, కేదారేశ్వర్, అయిత సుధాకర్, సాంబయ్య, సత్తయ్య, శ్యామ్ రావు లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఈ పాఠశాల ఆ రోజుల్లోనే విద్యార్థులందరికీ మేధో కేంద్రంగా నిలిచిందని వారు కొనియాడారు. పూర్వ విద్యార్థులు ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రవీణ్ కుమార్, గన్ శ్యామ్, మల్లెత్తుల సదయ్య, శ్రీపతి రామచందర్, మాదాసి సునీల్, శీలం శ్రీనివాస్, సుజాత, రజిత, కిరణ్ జ్యోతి, స్వాతి, స్వప్న, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ ప్రీమియర్ లీగ్ విజేత వీర్నాపల్లి -ఎల్లారెడ్డి పేట్ టీమ్

**సూర్య వీర్నాపల్లి**



కీర్తి శేషులు ఎంఈఓ మంకు రాజయ్య స్మారకార్థం జిల్లా స్థాయిలో నిర్వహించిన టీచర్ ప్రీమియం లీగ్ లో వీర్నాపల్లి - ఎల్లారెడ్డి పేట్ జట్టు వేములవాడ - బోయినపల్లి జట్టు పై 7 వికాట్ల తేడా తో విజయం సాధించింది .మ్యాన్ అఫ్ ది సిరీస్ గా అక్బర్ ఎన్నికయ్యారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన రగ్బీ క్రీడాకారులు

**సూర్య - సుల్తానాబాద్**



పెద్దపల్లి జిల్లా సబ్ జూనియర్స్ బాల బాలికల రగ్బీ టీమ్ ఎంపిక పోటీలను ఆదివారం సుల్తానాబాద్ లో నిర్వహించినట్లు జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపెల్లి మనోజ్ గౌడ్ తెలిపారు. బాలుర విభాగంలో 30 మంది, బాలికల విభాగంలో 20 మంది క్రీడా కారులు పాల్గొన్నారని, జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 3, 4న యాదాద్రి - భువనగిరి జిల్లాలో నిర్వహించే 6వ తెలంగాణ రాష్ట్ర స్థాయి రగ్బీ టోర్నమెంట్ లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అంతటి శంకరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి నరేష్, బోల్లి సత్యనారాయణ, ఆకుల అజయ్, ఇక్బాల్, ఎల్లే రాజు, శివ వెంకటేష్, సీనియర్ క్రీడాకారులు ముస్తఫా , సిద్ద తిరుపతి, శ్రీనివాస్ లతో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## గ్రామ శాఖ అధ్యక్షుడిగా సోమిడి ఉపేందర్

**సూర్య శంకరపట్నం**

మండల పరిధిలోని గద్దపాక గ్రామ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర జిల్లా కమిటీ ఆదేశాల మండల ప్రధాన కార్యదర్శి యమునూరి నాగరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు మండల అధ్యక్షులు కనుకుంట్ల శ్రీనివాస్ సమక్షంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించినట్లు నాగరాజు తెలిపారు. అనంతరం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షుడి గా సోమిడి ఉపేందర్, ఉపాధ్యక్షుడిగా శనిగారం కిరణ్, ప్రధాన కార్యదర్శిగా శనిగారం రాజేష్, పులి కోట శ్రీధర్,సంయుక్త కార్యదర్శిగా శనిగారం నవీన్, కోశాధికారిగా రాచర్ల మల్లేష్ ను గ్రామ యువకులు పెద్దల మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్, సమక్షంలో గ్రామ కమిటీ నియమించినట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో సంఘా నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆదర్శవంతమైన జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలి

### - రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

### అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో రివ్యూ నిర్వహించిన మంత్రి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తూ ఆదర్శవంతమైన జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి జిల్లా, డివిజన్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను అమలు చేయడంలో పెద్దపెల్లి జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉంటుందని, మంత్రి ఆదేశాల మేరకు విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందే విధంగా కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్యారెంటీ పథకాల పై దరఖాస్తులు స్వీకరించి వంద శాతం ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పక్కా కార్యాచరణ రూపొందించు కొని అమలు చేస్తున్నామని అన్నారు. లాభదాయక పంటలైన ఆయిల్ పామ్, కూరగాయల సాగు వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అనంతరం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలోనే రెండు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసి బస్ లలో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా నడుస్తున్నదని, ఇప్పటి వరకు 10 కోట్ల పైగా జీరో టికెట్లను జారీ చేశామని, మహిళా సాధికారత దిశగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం ఉపయోగ పడుతుందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచడం వల్ల మన జిల్లాలో 1400 పైగా రోగులు ఇప్పటి వరకు లబ్ది పోందారని అన్నారు. జిల్లాలో రైతుల పొలాలకు సాగునీరు అందించే దిశగా సాంకేతికంగా అనుకూలంగా ఉన్నచోట్ల ఎత్తిపోతల పథకం నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని మంత్రి నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నిర్మించేందుకు, ఆస్పత్రుల విస్తరణకు, రెసిడెన్షియల్ పాఠశాలల సొంత భవనాల నిర్మాణానికీ, రిజిస్ట్రేషన్ కార్యాలయం నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించాలని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మరెక్కడా లేనివిధంగా సాంస్కృతిక చరిత్రను చాటి చెబుతూ జిల్లా కలెక్టరేట్లో మ్యూజియం, అదే విధంగా ఉద్యోగుల కోసం లంచ్ రూమ్ లు, గ్రంథాలయ ఏర్పాటు చేసిన కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతులు వేసిన పంటలకు ఇబ్బందులు కలగకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నీటి విడుదల షెడ్యూల్ పై స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలని, ఎట్టి పరిస్థితుల్లో పంట ఎండిపోకుండా జాగ్రత్తలు వహించాలని మంత్రి ఆదేశించారు. అక్రమ ఇసుక తరలింపుపై కఠినంగా వ్యవహరించాలని, ఇసుక తరలింపు వాహనాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఓవర్లోడ్ కాకుండా చర్యలు తీసుకోవాలని, కేటాయింపులు పూర్తయిన వెంటనే ఇసుక తరలింపు ప్రక్రియ నిలిపివేసే విధంగా చూడాలని, అక్రమ ఇసుక తరలింపు నివారణపై కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని, నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అన్నారు.విద్యార్థులకు ఐటి రంగంలో పనిచేసేందు కు అవసరమైన నైపుణ్యాలను అందిస్తూ ఉపాధి లభించేలా శిక్షణ అందించే టాస్క్ శిక్షణ కేంద్రం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకొంటామని మంత్రి తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ. శ్రీనివాస్, డి.ఆర్.డి.ఓ. శ్రీధర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, మంథని ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తూము రవీందర్, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ రమా కాంత్, డిపిఓ చంద్రమౌళి, డీ.ఎస్.ఓ. ఏ. ప్రేమ్ కుమార్, డి.ఎం. సివిల్ సప్లై శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి ఈ. ఈ., డి.పి.ఆర్.ఈ., వివిధ శాఖల జిల్లా, డివిజన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేద్దాం

### -మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య కొడిమ్యాల/ గంగాధర**

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గం గంగాధర మండలం మధుర నగర్ లో ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే సు%శీ%కె రవిశంకర్ సమావేశం ను ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో వారు మాట్లాడుతూరానున్న పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులందరము కలిసికట్టుగా పని చేద్దాము అని అన్నారు. ఫిబ్రవరి 3వ తేదీన చొప్పదండి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటిస్తారని ఈ పర్యటనను విజయవంతం చేయాలి. చొప్పదండి నియోజకవర్గం లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిర్వహించే సన్నాహక సమావేశంలో కేటీఆర్ పాల్గొంటారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ఉన్న రోజుల్లో వినోద్ కుమార్ నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్ల నిధులు తీసుకువచ్చారు. పార్లమెంట్ లో తన గలాన్ని వినిపించి కరీంనగర్ కు స్మార్ట్ సిటీని తీసుకువచ్చిన ఘనత వినోద్ కుమార్ కు దక్కుతుంది కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ ఐదేళ్లలో నియోజకవర్గ అభివృద్ధికి పైసా తీసుకురాలేదు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవలసిన బాధ్యత కార్యకర్తల%శీ%దరి పై ఉంది. ప్రణాళిక ప్రకారం పని చేస్తూ కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేద్దాం. నియోజకవర్గంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ పర్యటిస్తున్న సందర్భంగా ప్రతి కార్యకర్త విధిగా పాల్గొని విజయవంతం చేయాలి అని చొప్పదండి నియోజక వర్గం నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుల చిత్రపటాలను మంత్రికి అందజేసిన రఘునాథ్ రెడ్డి

**సూర్య చిగురుమామిడి**



చిగురు మామిడి మండలంలోని గునుకుల పల్లె నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవ సందర్భంగా లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి మహనీయుల చిత్రపటాలను నూతన గ్రామపంచాయతీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ గునుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి కార్యదర్శి శ్రావణ్ కుమార్ లకు మహనీయుల చిత్రపటాలు చేశారు. అంతకుముందు మొట్టమొదటిసారిగా మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామానికి రావడంతో లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంత్రికి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కి కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సేవలను కొనియాడుతూ ట్రస్ట్ చైర్మన్ రఘునాథ్ రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువాతో సన్మానించి అభినందించారు. రానున్న రోజుల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినిత జడ్పిటిసి గికురు రవీందర్ సామాజిక సేవకురాలు కరుణాకంటి మంజులారెడ్డి తాసిల్దార్ నరేందర్ ఎంపీడీవో నరసయ్య వైస్ ఎంపీపీ బెతి రాజు రెడ్డి సింగల్ విండో వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి ఉపసర్పంచ్ కోన పోశయ్య వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు వార్డు సభ్యులు కొమ్మెర భూపతిరెడ్డి, గురుకుల శ్రీకాంత్ రెడ్డి, విజయ, సాగరిక, సువర్ణ కోఆప్షన్ సభ్యులు గాదె బాల్ రెడ్డి సావిత్రి సది కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిటుమల్ల రవీందర్ దాసరి ప్రవీణ్ కుమార్ ఆదర్శ రైతులు గునుకుల భాస్కర్ రెడ్డి చిట్యాల బాల్రెడ్డి తిరుమల్ రెడ్డి గునుకుల రాజేశ్వర్ రెడ్డి చింతపూల నరేందర్ అందే సురేష్ ఇందుర్తి ఉపసర్పంచ్ తోట సతీష్ విష్ణు డాక్టర్ శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన మాతంగి ఓదెయ్య (65) శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు జై భీమ్ గ్రూప్ కుల సంఘం గ్రూపులో సభ్యుడై ఉన్నందున గ్రూప్ ఆధ్వర్యంలో కుల సంఘం గ్రూపు తరఫున తమ కుటుంబ సభ్యులకు ఆదివారం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ్ర రాజయ్య,గ్రూప్ అధ్యక్షులు మోరిపోచయ్య, క్యాషియర్ మారముల వీరయ్య,మాతంగి శ్రీనివాస్, ఎస్ కొమురయ్య, కనుకుంట్ల వీరయ్య, ఓదెయ్య,శీను,గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అనుచిత వాక్యాలు మాట్లాడితే ఊరుకోము

**సూర్య చిగురు మామిడి**

మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య హెచ్చరించారు. చిగురుమామిడి మండల జడ్పిటిసి గీకురు రవీందర్ బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచారని మర్చిపోకూడదని దమ్ముంటే జడ్పిటిసి పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలవాలని డిమాండ్ చేశారు. ఆదివారం మండల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జడ్పిటిసి రవీందర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. జడ్పీటీసీ తన పరిధి దాటి మాట్లాడితే ప్రజలు తగిన రితిలో బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులు పెసరు రాజేశం,జిల్లా రైతుబంధు సమితి మాజీ సభ్యులు సాంబారి కొమురయ్య, మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు పెనుకుల తిరుపతి, ముక్కెర సదానందం,ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,సోషల్ మీడియా ఇంచార్జి బొట్ల రవీందర్,సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,పార్టీ మాజీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి,నాయకులు గీట్ల తిరుపతి రెడ్డి, సన్నీళ్ల మల్లేశం, కూనచ్చుల మహేందర్,ఏనుగుల రవీందర్ రెడ్డి,కిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు.

**సూర్య చిగురు మామిడి....**



చిగురుమామిడి మండలంలో వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర రవాణ మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గాగిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఇందూర్తి గ్రామ ఉపసర్పంచ్ తోట సతీష్, బి అర్ ఎస్వీ నియోజక వర్గ కార్యదర్శి చెల్పూరి విష్ణుమాచారి, వార్డు సభ్యులు సుదగొని శ్రీనివాస్ నవాబుపేట గ్రామానికి చెందిన కాశపాక శంకర్ లను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధులు దాసరి ప్రవీణ్ కుమార్, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చింతపూల నరేందర్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బొడిగ పరుశు రాములు, అందె సురేష్, నరేందర్ సింగ్ బోయిని వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.